ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 287 | పేజీలు: 6 | వెల: రూ.3/- | మంగళవారం 27 జనవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఎగరేసిన గవర్నర్**

**సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం, మంత్రులు, స్పీకర్**

**అసెంబ్లీ, మండలి, సచివాలయంలోనూ రిపబ్లిక్ డే సంబరాలు**

**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అధికారిక కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు.

అంతకుముందు తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్ర సచివాలయంతో పాటు జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లోనూ రిపబ్లిక్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో దేశభక్తి వాతావరణం నెలకొంది.






## అక్రిడిటేషన్ కార్డుల్లో మహిళలకు
# 33% తప్పనిసరి!

**హైదరాబాద్,జనవరి 26 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ప్రభుత్వం మీడియా అక్రిడిటేషన్ 2026 నిబంధనాల్లోపలు కీలక సవరణలు చేస్తూ ఇవాళ తాజాగా జీవో నెం.103ను విడుదల చేసింది. ఈ సవరణల ద్వారా అక్రిడిటేషన్ల కేటాయింపులో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మరికొన్ని నిబంధనలల్లో ప్రభుత్వం మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇక మీడియా యాజమాన్యాలు డెస్క్ జర్నలిస్టుల విభాగంలో కనీసం 33% శాతం మహిళలకు అవకాశం కల్పించడాన్ని తప్పనిసరి చేసింది. అక్రిడిటేషన్ కోటాలో కూడా మహిళా జర్నలిస్టులకు ఫస్ట్ ప్రియారిటీ ఇవ్వాలని స్పష్టం చేసింది. 2.5 లక్షల కంటే ఎక్కువ సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు, 1.50 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న మండలాల్లో అదనంగా ఒక అక్రిడిటేషన్ కార్డు కేటాయించనున్నారు.2.5 లక్షల సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు స్పోర్ట్స్, కల్చర్, ఫిలిం విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో ఒక్కో అదనపు అక్రిడిటేషన్ కార్డును సర్కార్ మంజూరు చేసింది. అదేవిధంగా 75 వేల నుంచి 2.5 లక్షల లోపు సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు స్పోర్ట్స్, కల్చర్, ఫిలిం విభాగాల్లో ఏదో ఒకదానిలో రాష్ట్ర స్థాయిలో ఒక అదనపు కార్డును ఇవ్వనున్నారు. అలాగే ఉర్దూ బిగ్ న్యూస్ పేపర్ అనే పదాన్ని ఉర్దూ డైలీ న్యూస్ పేపర్ గా మార్చింది,రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధితో పాటు పెద్ద దినపత్రికల నుంచి ఒక డెస్క్ జర్నలిస్ట్ ప్రతినిధిని కొత్తగా ఇద్దరు సభ్యులకు చోటు కల్పించనున్నారు. ఇకపై అక్రిడిటేషన్ నిబంధనల్లో ఎక్కడ 'మీడియా కార్డు' అని ఉన్నా దానిని 'అక్రిడిటేషన్ కార్డు'గానే పరిగణించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ సవరణలపై జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# దేశ రాజధానిలో అంబరాన్నంటిన
# గణతంత్ర వేడుకలు

**అంబరాన్నింటిన గణతంత్ర వేడుకలు**

**జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము**

**ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన**

**ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు**

**ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్**






**న్యూఢిల్లీ, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు

..మిగతా 2లో

## భాజపా కుట్రలను ప్రజలు
# అర్థం చేసుకోవాలి

**మహేశ్‌కుమార్ గౌడ్**

**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

కేంద్రంలో 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన అన్ని సంక్షేమ పథకాలను ప్రస్తుత పాలకులు తొలగిస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని.. లౌకిక వాదానికి తూట్లు పొడిచే

..మిగతా 2లో



# పోలీసులకు పతకాల పంట

**హెడ్ కానిస్టేబుల్‌కు 'శౌర్య పతకం'**

**గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణకు 23 పోలీస్ పతకాలు**

**హెడ్ కానిస్టేబుల్ మర్రి వెంకటరెడ్డికి అత్యున్నత శౌర్య పతకం**

**ఇద్దరు అధికారులకు రాష్ట్రపతి విశిష్ట సేవా పురస్కారాలు**

**12 మంది పోలీసులకు ఉత్తమ సేవా పతకాలు, ఇతరులకు మరో 8**




**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్ఠాత్మక పోలీస్ పతకాల్లో తెలంగాణ సత్తా చాటింది. రాష్ట్రానికి చెందిన మొత్తం 23 మంది సిబ్బంది ఈ పురస్కారాలకు ఎంపికయ్యారు. విధి నిర్వహణలో అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించిన వారికి ఇచ్చే 'శౌర్య పతకం' ఈ ఏడాది తెలంగాణ నుంచి ఒక్కరికే దక్కింది. సైబరాబాద్ కమిషనరేట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మర్రి వెంకట్‌రెడ్డి, తన ప్రాణాలను పణంగా పెట్టి చూపిన సాహసానికి గాను ఈ అత్యున్నత పురస్కారాన్ని దక్కించుకున్నారు.

కేంద్ర హోంమంత్రిత్వ శాఖ విడుదల చేసిన జాబితా ప్రకారం.. ఇద్దరు అధికారులు

..మిగతా 2లో



## కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ
# అవినీతి పార్టీలే

**రామచందర్‌రావు**

**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

గణతంత్ర వేడుకల్లో భాగంగా భాజపా కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ రావు, వేముల అశోక్, పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. "కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారు. ఓటు చోరీ కాదు.. రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ అయింది. అమిత్ షా వ్యాఖ్యలను మార్ఫింగ్ చేసిన అంశంలో సీఎం రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసు పెండింగ్‌లో ఉంది. 'వీబీ జీ రామ్ జీ' పథకంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీలే" విమర్శించారు.

## ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై
# తీవ్ర వ్యతిరేకత



**బాంబ్ పేల్చిన కోదండరాం**

**రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. మున్సిపల్

..మిగతా 2లో

# దేశ రాజధానిలో అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు






**మొదటి పేజీ తరువాయి...**

పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్‌ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుమడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం







**అలరించిన వేడుకలు కలెక్టరెట్ లో, ధర్మ కంచ మినీ స్టేడియం లో**
**జాతీయ జెండా ని ఆవిష్కరించిన కలెక్టర్**
**పోలీస్ గౌరవ వందన స్వీకరించిన జిల్లా కలెక్టర్**
**జిల్లా అభివృద్ధి పైన సందేశం**
**సాంస్కృతిక కార్యక్రమాలతో మారు మోగిన స్టేడియం**
**ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు**
**వివిధ శాఖల స్టాల్స్ ఏర్పాటు .. జిల్లాలో సమగ్ర అభివృద్ధి**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 26 (ప్రభాత ఉదయం):**

అన్ని రంగాల్లో జిల్లా లో అభివృద్ధి గణనీయం గా జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం భారత గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 77 వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా లో ఘనంగా జరిగాయి. ముందుగా కలెక్టరెట్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ జెండా ను ఆవిష్కరించి అనంతరం స్థానిక స్టేడియం లో ఏర్పాటు చేసిన వేడుకలకి హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్ నిర్వహణ ముగిసిన అనంతరం జిల్లా లోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సమగ్ర సందేశాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా ప్రజలకు తెలియజేసారు. చేనేత రుణ మాఫీ పథకం క్రింద 293 మంది లబ్దిదారులకు గాను రూ.2,06,25,000/- రూపాయల చెక్కుని అందించారు. ఆ తర్వాత వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. వివిధ శాఖలలో ఉత్తమ సేవలందిస్తున్న జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులకు, వారి సిబ్బంది కి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందించారు. చివరగా పోలీస్, వ్యవసాయం, ఉద్యనవన, జిల్లా గ్రామీణభివృద్ధి, మెప్మా, తదితర శాఖల వారు పెట్టిన స్టాల్స్ ని కలెక్టర్, అదనపు కలెక్టర్ లు,డీసీపీ పరిశీలించి ఏర్పాటు తీరును అభినందించారు. ఈ కార్యక్రమం లో జనగామ శాసనసభ్యులు పల్లా రాజ్యశ్వర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఆర్డీవోలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ నేతలు









**పటాన్ చెరు,జనవరి 26 (ప్రభాత ఉదయం):**

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వాడవాడలా పలువురు నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇందులో భాగంగా 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు బొల్లారం డివిజన్ పరిధిలో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు గురించి వివరిస్తూ నేతలు ప్రసంగించారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

**అభివృద్ధికి చిరునామాగా పటాన్ చెరు**
**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**
**అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు..**
**77 మీటర్ల జాతీయ జెండాతో మార్చ్ ఫాస్ట్**
**రూ 4 లక్షల 40 వేల సొంత నిధులతో నగదు బహుమతులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**




**పటాన్ చెరు, జనవరి 26 (ప్రభాత ఉదయం):**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ సహకారం,ప్రజల అండదండలతో పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పటాన్చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. జిహెచ్ఎంసి, మైత్రి మైదానం, ఎంపీడీవో, ఎమ్మార్వో, ముదిరాజ్ భవన్ తో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను సాధిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అశ్వాలతో కలిసి 77 మీటర్ల జాతీయ జెండాతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అందర్నీ అలరించింది. అనంతరం నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలకు ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపాయలు, పోటీలో పాల్గొన్న ప్రతి పాఠశాలకు 5000 రూపాయల చొప్పున 4 లక్షల 40 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జైపాల్, మాజీ కార్పొరేటర్ సపానదేవ్, తహసిల్దార్ హరి బాబు, ఎంపీడీవో యాదగిరి, డీఎస్పీ ప్రభాకర్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎంఈఓలు నాగేశ్వరరావు నాయక్, రాథోడ, సీఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## భాజపా కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

కుట్రలు చేస్తున్నారని ఆక్షేపించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కేసీఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపించారు.

"కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ సూచనలతో ముందుకెళ్తున్నాం. సీఎం రేవంత్ రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారు. కులగణన సర్వేతో దేశంలోని అన్ని రాష్ట్రాలూ తెలంగాణ వైపు చూస్తున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి మేం కట్టుబడి ఉన్నాం. కులగణన బిల్లులను భాజపా అడ్డుకుంటోంది. ఆ పార్టీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి"అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

## ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

**మొదటి పేజీ తరువాయి...**

ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.. మా అభిప్రాయాన్ని కాంగ్రెస్‌కు స్పష్టంగా చెప్పామని తెలిపారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క తెలంగాణ బిడ్డపై ఉందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సింగరేణిని కార్పొరేట్ శక్తుల చేతిలో బంధీ కానీయొద్దని తెలిపారు. నేను కూడా ఫోన్ ట్యాపింగ్ కేసు బాధితుడినే అన్నారు. అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ చేసేటప్పుడు లేని భయం.. విచారణ సమయంలో మొదలైందని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే.. బీఆర్ఎస్ నేతలు చేయని అవినీతి లేదని విమర్శించారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ కుటుంబం తప్పా ఎవరూ బాగుపడలేదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని కోదండరాం పిలుపునిచ్చారు.

## పోలీసులకు పతకాల పంట

**మొదటి పేజీ తరువాయి...**

పోలీసు శాఖలో అత్యున్నతమైన రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యూ) అదనపు ఎస్పీ మంద జీఎస్ ప్రకాశ్ రావు, సీఐ విభాగం ఎస్పై అను దామోదర్ రెడ్డి ఈ గౌరవాన్ని పొందారు. వీరితో పాటు రాష్ట్ర పోలీసు శాఖలోని వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన మరో 12 మంది సిబ్బందికి 'ఉత్తమ సేవా పతకాలు' లభించాయి. ఐజీ స్థాయి అధికారి నుంచి కానిస్టేబుల్ వరకు ఈ జాబితాలో చోటు దక్కించుకోవడం విశేషం.

**అగ్నిమాపక, జైళ్లు, హోంగార్డుల సిబ్బందికి కూడా దక్కిన గౌరవం**

ఈ పురస్కారాలు కేవలం పోలీసులకే పరిమితం కాలేదు. అగ్నిమాపక, జైళ్లు, హోంగార్డుల విభాగాల్లోని సిబ్బంది సేవలకు కూడా గుర్తింపు లభించింది. ముగ్గురు అగ్నిమాపక సిబ్బంది, ఇద్దరు జైళ్ల శాఖ అధికారులు, ముగ్గురు హోంగార్డులు కేంద్ర పతకాలు అందుకున్న వారిలో ఉన్నారు. ముఖ్యంగా కఠినమైన శిక్షణకు, సాహసోపేతమైన ఆపరేషన్లకు పేరుగాంచిన గ్రేహౌండ్స్ విభాగంలోని హోంగార్డులకు పతకాలు రావడం వారి అంకితభావానికి నిదర్శనం. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సిబ్బంది చూపుతున్న ప్రతిభకు ఈ పురస్కారాలు ఒక గుర్తింపు అని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. పతక విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.

ఉత్తమ సేవా పతకాలు పొందిన వారు: బడుగుల సుమతి (ఐజీ, ఎస్సైబీ), అట్లూరి భానుమూర్తి (సీనియర్ కమాండెంట్, టీజీఎస్పీ 8వ బెటాలియన్), పగుంట వెంకట రాములు (కమాండెంట్, టీజీఎస్పీ 13వ బెటాలియన్), మొగిలిచర్ల శంకర్‌రెడ్డి (డీఎస్పీ, సీఐడీ), తుమ్మల లక్ష్మి (డీఎస్పీ, పీటీసీ, అంబర్‌పేట), బుర్ర ఎల్లయ్య (ఎస్సై, వేములవాడ), కేవీఎం ప్రసాద్ (ఏసీపీ, సైబర్ క్రైమ్స్, హైదరాబాద్), సి.వంశీమోహన్‌రెడ్డి (డీఎస్పీ, పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్), వి.పురుషోత్తంరెడ్డి (ఆర్ఐ, టీజీఎస్పీ, 5వ బెటాలియన్), బొడ్డు ఆనందం (ఏఎస్సై, పెద్దపల్లి), పైలి మనోహర్ (హెడ్‌కానిస్టేబుల్, ఎస్పీఎఫ్), సయ్యద్ అబ్దుల్ కరీం (ఎస్సై, సీఐ సెల్).

ఇతర విభాగాల విజేతలు: హోంగార్డులు: రవి మసరాం, జంగయ్య పిట్టకల, రేణుక బుర్రనోళ్ల (అందరూ గ్రేహౌండ్స్).

జైళ్లశాఖ: సుధాకర్‌రెడ్డి మూలగుండ్ల (డిప్యూటీ జైలర్), అశోక్ కుమార్ కురిమిండ్ల (అసిస్టెంట్ డిప్యూటీ జైలర్).






## ఘనంగా ఇస్నాపూర్ గీతాంజలి రోబోటిక్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పటాన్ చెరు,జనవరి 26 (ప్రభాత ఉదయం):**

గణతంత్ర దినోత్సవం 77 ను పురస్కరించుకుని ఇస్నాపూర్ గీతాంజలి రోబోటిక్ పాఠశాలలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. పాఠశాల ఆవరణలో నిర్వాహకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు వీనుల విందుగా అలరించాయి. విద్యార్థుల ప్రసంగాలు, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత పై వ్యాఖ్యానం, నృత్య ప్రదర్శనలు జరిగాయి. కరాటే విద్యను శిక్షకుడి నేతృత్వంలో వివిధ తరగతుల విద్యార్థులు ఈ సందర్భంగా ప్రదర్శించారు.కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు కృష్ణ కిషోర్, ప్రిన్సిపల్ గౌరి రేగొండ, ప్రియదర్శిని, జి. మాధవి, దివ్య,శిరీష, నాగరాణి,కల్పన,ఐ. మాధవి, కృష్ణ వేణి, లక్ష్మి, సునీత సహాయకులు ప్రభాకర్, దుర్గా, లక్ష్మి, స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



భవానీ కాలనీ లో గల కెన్వర్త్ అపార్ట్ మెంట్స్ లో జరిగిన గణ తంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి లు



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



నైట్ షెల్టర్ లో ఎ సదాలక్ష్మి

# రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బుద్వేల్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద, యువజన సంఘాలు, బస్తీలు, కాలనీలలో జాతీయ పతాకాలను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు.

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..**

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సరికొండ వెంకటేశ్, ఎన్ దనుంజయ, సోమ శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

**బవానీ కాలనీ కెన్వర్త్ అపార్ట్మెంట్స్ లో....**

బవానీ కాలనీ కెన్వర్త్ అపార్ట్మెంట్స్ లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇం ద్రారెడ్డి మువ్వన్నెల జెండా ను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తీక్ రెడ్డి, రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి. అర్చన జయప్రకాశ్ తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం అన్నారు. రాజ్యాంగం ప్రకారమే మనం దేశాన్ని పరిపాలించుకుంటున్నామన్నారు.

**వివిధ ప్రాంతాలలో.....**

రాజేంద్రనగర్ లోని వివిధ ప్రాంతాలలో ఆయా సంస్థల అధిపతులు, రాజకీయ నాయకులు జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ లో ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్దేవుపల్లి డివిజన్లలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు పి.అర్చన జయప్రకాశ్, మోంద్ర సంగీత గౌరీశంకర్, తోకల శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు వై.శ్రీధర్, మేకల వనితారెడ్డి, ఎ సదాలక్ష్మి, కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర్ రావు , ఎన్ మల్లారెడ్డి, ఎం కొమురయ్య, పుస్తకాల నర్సింగ్ రావు , కన్యగారి నర్సింహ్మారెడ్డి లు జాతీయ పతాకాలను ఎగురవేశారు.




రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఎగురవేస్తున్న జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి



ఐ ఐ ఆర్ ఆర్ లో డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎన్ టీ ఆర్ భవన్ లో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యకులు సామ భూపాల్ రెడ్డి



రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ లో....



హైదర్ గూడ లో....



రాజేంద్రనగర్ మహిళా మండలి లో....



సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, కన్యగారి నర్సింహారెడ్డి లు



## హైదర్ గూడ డివిజన్ లక్ష్మీ రామ్ హరన్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం: జలమండలి డీజీఎం ఖాజా జవహర్ అలీ**

**రాజేంద్రనగర్, జనవరి 26(ప్రభాత ఉదయం)**

జిహెచ్ఎంసి అత్తాపూర్ సర్కిల్ పరిధిలోనిహైదర్ గూడ డివిజన్ లక్ష్మీ రామ్ హరన్ లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మెట్రో వాటర్ బోర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఖాజా జవహర్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మురికి నీటి వ్యవస్థను మెరుగుపరచడంలో నీటి సరఫరాను మరింత పటిష్ట పరచడానికి ప్రజల సహకారం అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీరాం హరన్ అసోసియేషన్ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు

## రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి

**బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం వనితారెడ్డి**

**రాజేందర్ నగర్, జనవరి 26(ప్రభాత ఉదయం)**

దేశంలో రాజ్యాంగ ఫలాలు సామాన్యులకు అందాల్సిన అవసరం ఉందని బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని హైదర్ గూడ డివిజన్ లో గల ఉప్పరపల్లి మారుతి ఎంక్లేవ్ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన వేడుకల లో డాక్టర్ పద్మమణి , అరుంధతి లతో కలిసి ఆమె జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు డాక్టర్ దుర్గాప్రసాద్, చైతన్య విలాస్ కాలనీ ప్రతినిధులు వేణుగోపాల్, రమణ, వేణుగోపాల్, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మారుతి ఎంక్లేవ్ కాలనీలో జాతీయ జెండా ఎగురవేస్తున్న బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం వనితారెడ్డి

## భవాని కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండా ఎగరవేసిన మాజీ కార్పొరేటర్ భూపాల్ గౌడ్**

**బండ్లగూడ, జనవరి 26(ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని బండ్లగూడ భవాని కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ కార్పొరేటర్ భూపాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా భూపాల్ గౌడ్ మాట్లాడుతూ... రాజ్యాంగ ఫలాలు సామాన్యులకు అందాల్సిన అవసరం ఉందన్నారు. తాను కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



చింతకుంట పార్క్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న జలమండలి డీజిఎం కాజా జోహార్ అలీ

## చింతకుంట పార్కు మురిగినీటికి శాశ్వత పరిష్కారం:

**వాటర్ బోర్డు డీజిఎం కాజా జోహార్ అలీ**

**రాజేంద్రనగర్, జనవరి 26(ప్రభాత ఉదయం)**

హైదర్ గూడ డివిజన్ చింతకుంట పార్కులో మురుగనీటి సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం చేస్తామని మెట్రో వాటర్ బోర్డ్ డీజీఎం కాజా జోహార్ అలీ హామీ ఇచ్చారు. చింతకుంట పార్కులో జాతీయ జెండా నా ఆవిష్కరించిన తర్వాత ఆయన మాట్లాడారు. మీద ప్రాంతాల్ని వస్తున్న మురుగునీటిని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటకు పంపించడానికి సర్వే చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట పార్కు వాకర్స్ పాల్గొన్నారు.

## ప్రేమ విఫలమై ఓ యువకుడు ఆత్మహత్య

**బుద్వేల్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**



ఆదిత్య రెడ్డి

ప్రేమ విఫలమై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.. అత్తాపూర్ సాయి నగర్ కు చెందిన యాకిరెడ్డి కుమారుడు ఆదిత్యరెడ్డి(29) ప్రైవేటు ఉద్యోగి. ఇతను ఆంధ్రప్రదేశ్ వాస్తవ్యురాలు ప్రస్తుతం శంషాబాద్ లో నివాసం ఉంటున్న ఓ యువతిని ప్రేమించాడు. పెళ్లి కూడా చేసుకుందామని అనుకున్నారు. అయితే ప్రస్తుతం ఆ యువతి ఆదిత్యరెడ్డి తో పెళ్లి చేసుకోవడానికి గాని, కలిసి ఉండటానికి కాని ఇష్టపడటం లేదు. మనస్థా పానికి గురైన ఆదిత్య రెడ్డి ఆదివారం సాయంత్రం ఇంటికి వచ్చాడు. పైన గదిలో పడుకుంటానని, సోమవారం పరీక్ష ఉందని రాత్రి 12:30 గంటలకు నిద్రలేపాలని తండ్రికి చెప్పాడు. ఆదివారం రాత్రి 12:30 గంటలకు తండ్రి యాకిరెడ్డి కొడుకు ఆదిత్యరెడ్డిని ఫోన్ చేసి లేపడానికి ప్రయత్నించగా అతను ఫోన్ తీయలేదు. పైకి వెళ్లి చూడగా తలపు లోపలినుంచి పెట్టుకుని ఉన్నాడు. క్రిందకు వచ్చి భార్యకు చెప్పి సుత్తితో తలుపులు పగులగొట్టి చూడగా ఆదిత్యరెడ్డి లుంగీతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని కనిపిం చాడు. సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు. యాకిరెడ్డి ఫిర్యాదు మేరకు అత్తాపూర్ ఎస్ఐఐ వెంకటేశ్ దర్యాప్తు చేస్తున్నారు.



మహిళా సంఘాలకు రూ 31.38 కోట్ల బ్యాంకు లింకేజి రుణాల చెక్కును అందచేస్తున్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి

## మహిళా సంఘాలకు రూ.31.38 కోట్ల రుణాల అందజేత

**బుద్వేల్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి అన్నారు. రాజేం ద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలో ఉన్న 325 మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం బ్యాం కుల తో మాట్లాడి మంజూరు చేయించిన రూ.31.38 కోట్ల రుణ సహాయాన్ని సోమవారం ఆయన చెక్కు రూపంలో అందజేశారు. ఈ రుణాలతో చిన్న చిన్న కుటీర పరిశ్రమలు, దుకాణాలు, చేతి వృత్తుల పనులు, టైలరింగ్ లాంటి ఉపాధినిచ్చే పథకాలను ఏర్పాటు చేసుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. కార్యక్రమంలో అత్తాపూర్, రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు సమ్మయ్య, సురేందర్ రెడ్డి, డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ స్వాతి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు లక్ష్మణ్, విజయేందర్, విజయ్, రేణుక, ఉపేందర్ లు పాల్గొన్నారు.



సమ్మక్క సారలమ్మ జాతర కు ముస్తాబైన మానస హిల్స్ సమీపంలోని దేవాలయం

## ఈ నెల 28, 29వ తేదీలలో రాజేంద్రనగర్‌లో సమ్మక్క, సారాలమ్మ పూజలు

**బుద్వేల్, జనవరి 26(ప్రభాత ఉదయం)**

ఈ నెల 28,29వ తేదీలలో రాజేంద్రనగర్ మానసహిల్స్ ఏవీఎస్ రెడ్డి నగర్ కాలనీ సమీపంలో గల సమ్మక్క, సారాలమ్మ దేవాలయాల వద్ద పూజా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు నిర్వాహకులు నీరుడు శ్రీరాములు మ దిరాజ్ ఓ ప్రకటన లో తెలిపారు. ప్రతి సంవత్సరం మాఘశుద్ద దశమి, మాఘ శుద్ద పౌర్ణమి రోజులలో అమ్మవార్లకు కుంకుమ భరణి లు సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ పూజా కార్యక్రమాలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచే కాకుండ నగరం నుంచి పెద్ద ఎత్తున భక్తు బిలు వస్తారన్నారు. సమ్మక్క సారాలమ్మ దేవాలయ పూజారి చంద్రకుమార్ ఆధ్వర్యంలో ఈ పూజలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

# ఐఖ్యతతోనే రాజకీయ ఎదుగుదల

**గతం, గతహా ఎన్నికల్లో పోటీకి మేము సైతం : పద్మశాలీయుల స్పష్టీకరణ**

**- మైలార్ దేవ్ పల్లి, కాటేదాన్ డివిజన్ లలో పద్మశాలిల పోటీ షూరు.**

**- అధికార, ప్రతిపక్ష పార్టీలు పద్మశాలిలకు టికెట్లు ఇవ్వాల్సిందేని సంయుక్తంగా నిర్ణయించిన పద్మశాలి సంఘాలు.**

**- ఇప్పటి వరకు గెలిపించాం.. ఇక గెలిచి సత్తా చాటుతామంటున్న నేతలు.**

**- పద్మశాలిపురం మార్కండేయ భవన్ లో జరిగిన ఉమ్మడి డివిజన్ ముఖ్య నాయకుల ముఖాముఖిలో నిర్ణయం**

**రాజేంద్రనగర్ , జనవరి26 (ప్రభాత ఉదయం)**





సామాజిక ఐఖ్యతతోనే రాజకీయ ఎదుగుదల సాధ్యమని, ఆ దిశగా రానున్న గ్రేటర్ ఎన్నికలకు సిద్ధం కావాలని పద్మశాలి ప్రతినిధుల బృంధం సంయుక్తంగా నిర్ణయించింది. రాజకీయ నాయకులను ప్రజా ప్రతినిధులుగా గెలిపించడంలో మెజారిటీ ఓటర్లుగా సత్తాచాటుతున్న తాము రెండు దశాబ్దాల పూర్వం కోల్పోయిన పద్మశాలి ప్రజా ప్రాతినిధ్యం తిరిగి సాధించుకోవాలని తీర్మాణించారు. ఆదివారం పద్మశాలిపురంలోని మార్కండేయ భవన్ లో ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి మైలార్ దేవ్ పల్లి డివిజన్ పద్మశాలీల రాజకీయ చైతన్య ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరైన వివిధ బస్తీలు, కాలనీలకు చెందిన పద్మశాలి సంఘాల, యువజన సంఘాల నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ లో మునిసిపాలిటీల విలీనం, పాత డివిజన్ల పునర్విభజనలో భాగంగా కొత్త డివిజన్ లుగా ఏర్పాటు కానున్న కాటేదాన్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ల నుంచి కార్పొరేటర్ అభ్యర్థులుగా పోటీ చేయాలని రంగంలోకి దిగే పద్మశాలి అభ్యర్థుల గెలుపుకు ఏ విధంగా కృషి చేయాలన్న సమాలోచనను వారు చేశారు. అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు కార్పొరేటర్ గా పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న పద్మశాలిలకు ఆయా పార్టీలలో అవకాశం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఏ పార్టీ పద్మశాలీలకు టికెట్ ఇచ్చినా గెలిపించుకు తీరుతామని ముక్తకంఠంతో చెప్పారు. ఆయా పార్టీలు పద్మశాలి నాయకత్వాన్ని స్వాగతించని పక్షంలో స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల భరిలోకి ఆసక్తి ఉన్న పద్మశాలి నాయకులు దిగి సత్తా చాటాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఇప్పటి వరకు గెలుపోటములు నిర్దేశించిన తాము పోటీ చేసి ప్రజా ప్రతినిధులుగా గెలవకపోతే మరో రెండు దశాబ్దాలు రాజకీయంగా ప్రజా ప్రాతినిధ్యం కోల్పోవడం ఖాయమన్న నిర్ణయం అందరు వ్యక్తం చేశారు. పద్మశాలి సామాజికవర్గాన్ని ఆధరించి ఏ పార్టీ టికెట్లు ఇచ్చిన ఆ పార్టీ అభ్యర్థులుగా తమ సామాజిక వర్గ నాయకత్వాన్ని గెలిపించి ఆయా పార్టీలకు బహుమతిగా ఇస్తామని తేల్చిచెప్పారు. లేని పక్షంలో ఆయా పార్టీలకు తగిన రాజకీయ బుద్ధి మెజారిటీ ఓటర్లుగా పద్మశాలిలు చెప్పడానికి కార్యాచరణ సిద్ధం చేసి రంగంలోకి దిగుతామని హెచ్చరించారు. కాగా, కాటేదాన్ డివిజన్ నుంచి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయడానికికు తాను సిద్ధమని ఆ పార్టీ నాయకుడు కొంపల్లి జగదీష్ ఈ సమావేశంలో పద్మశాలి నాయకుల అందరి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల పద్మశాలి పెద్దలు మసున వెంకటేష్, ఉస్కెమూరి నిరంజన్,మునగపాటి వెంకటేశ్, సంకూరి జయప్రకాష్ , గంజి వెంకటేష్, బొల్ల శ్రీనివాస్, పులిజాల వివేకానంద, ఏర్వ సత్యనారాయణ, మసున వెంకటేష్, పున్న సోమయ్య, పున్న క్రిష్ణ, వివిధ ప్రాంతాల ప్రతినిధులు బొల్ల నరేందర్, పెగుడ సూర్యకిరణ్, ఆడెపు తిరుమలేష్, గద్దె యాదగిరి, సామల సతీష్, బొల్ల వెంకటేష్, బోడ నర్సింహా, బండారు యాదగిరి, కోట శ్యామ్ కుమార్, యంజాల మహేష్ రాజ్, గంజి లాలీశ్వర్, దొంతరాజు, శిరందాసు నరేందర్, పల్లాటి నర్సింహా, సంకూరి శ్రీకాంత్, గంజి రాజు, లక్ష్మీ నారాయణ, చెన్న రవి, పుట్ట కిశోర్, ఉస్కెమూరి శేఖర్, నర్సింహరాజు, శిరందాసు ప్రభాకర్, రుద్ర శివ, కూరపాటి బాలస్వామి, ఉప్పల మహేష్,బొల్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


ప్రభుత్వ పాఠశాల వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న సర్పంచ్, మాజీ సర్పంచ్


గ్రామంలో గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న నాయకులు


గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగరవేస్తున్న సర్పంచ్

**కొత్తకోట, జనవరి 26(ప్రభాత ఉదయం)**

మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాల ల వద్ద గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎం భీమ్ రెడ్డితో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ,పంచాయతీ కార్యదర్శి , గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు , నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి : జనవరి 26 : (ప్రభాత ఉదయం)**

సైబరాబాద్: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న ఢిల్లీలోని ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేశారు. అలాగే 1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని ఆమోదించుకుని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా రూపుదిద్దుకుని 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చిందని వివరించారు. భారత రాజ్యాంగం వల్లే ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు లభిస్తున్నాయని సీపీ తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవులన్నీ ప్రజల చేత ఎన్నికైన ప్రతినిధుల ద్వారానే నిర్వహిస్తున్నారని ఇదే ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది కూడా రాజ్యాంగ పరిమితుల్లోనే తమ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు మహిళా సాధికారత మహిళల ఓటు హక్కు వంటి హక్కులను రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్ సహా పలు దేశాల్లో రాజకీయ అస్థిరతలు, తిరుగుబాట్లు కనిపిస్తున్నప్పటికీ మన దేశం సురక్షితంగా నిలబడటానికి దృఢమైన రాజ్యాంగమే ప్రధాన కారణమని సీపీ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు న్యాయవ్యవస్థలు రాజ్యాంగాన్ని కాపాడుతూ ప్రజల హక్కులను రక్షిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబరాబాద్ పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు. రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం “పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ” అవార్డు పొందిన హెడ్ కానిస్టేబుల్ మర్రి వెంకట్ రెడ్డిని సీపీ అభినందించి సన్మానించారు. అలాగే నలుగురికి అతి ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు. వీరిలో పదవి విరమణ చేసిన రోడ్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఎల్ సీ నాయక్, ఎస్ఐ షేక్ అబ్దుల్లా ఏఎస్ఐ కె. రవీందర్ రెడ్డి, ఏఎస్ఐ పొల్లంగారి సత్యనారాయణ రెడ్డిలకు పతకాలను ప్రదానం చేశారు. అలాగే ఉత్కృష్ట పతకాలకు ఎంపికైన 11 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు ప్రదానం చేశారు. వీరిలో గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గోనె సురేష్, ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ హెడ్ కానిస్టేబుల్ కె. నాగేశ్, ఫింగర్ ప్రింట్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ కుమ్మరి సురేందర్, కానిస్టేబుళ్లు అవుసుల పురుషోత్తం, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ లింగాల కరుణాకర్, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎం. యాదయ్య, ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్; సిద్ధాపురం చంద్రశేఖర్, ఆర్‌టీఏఎం సెల్ కె. కిషోర్ బాబు, సీటీసీ సైబరాబాద్ రాజమోని జనార్ధన్, ఈ చలాన్ విభాగంలో పని చేస్తున్న ఇ. కృష్ణయ్య ఆర్‌టీఏఎం సెల్ నుండి గొల్ల ప్రవీణ్ కుమార్ పతకాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్. శ్రీనివాస్, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, ఉమెన్‌అండ్ చైల్డ్ వింగ్ డీసీపీ సృజన కరణం, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, ఏడీసీపీలు, ఏసీపీలు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, చీఫ్ అడ్మిన్ ఆఫీసర్ గీత, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఇన్ స్పెక్టర్లు, మినిస్టీరియల్ స్టాఫ్ తోపాటు వివిధ సెక్షన్ ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ముువ్వన్నెల జెండా ఆవిష్కరించిన సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి


శౌర్యా పతకాని ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ వెంకటరెడ్డిని సన్మానిస్తున్న సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి.



## బొల్లారం ది మాస్టర్ మైండ్ పాఠశాలలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి

**పటాన్ చెరు, జనవరి 26 (ప్రభాత ఉదయం):**

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని బొల్లారం డివిజన్ పరిధిలోని ది మాస్టర్ మైండ్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ది మాస్టర్ మైండ్ పాఠశాల చైర్మన్ డాక్టర్ సంఘని రాజు,ముఖ్య అతిథులుగా వి. మాధవ రెడ్డి, గౌరవ అతిథులుగా బొల్లారం డివిజన్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం. రవీందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులు, విధులు, బాధ్యతలు గురించి ఆయన సంపూర్ణంగా వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు అట పాటలతో, దేశ భక్తితో కూడిన గీతాలకు నృత్య ప్రదర్శన చేసి అలరించారు. ముఖ్య అతిథులను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి బుక్య శివ నాయక్, డైరెక్టర్ సునీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరోజు శ్వేతా, విశిష్ట అతిథులు మరోజు రామమూర్తి, చంద్రకళ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ 8వ బెటాలియన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి : జనవరి 26, (ప్రభాత ఉదయం)**

కొండాపూర్ 8వ బెటాలియన్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కమాండెంట్ ఎం. రామకృష్ణ పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ ...ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్య వచ్చిందని సొంత మేధావులు రూపొందించిన మన రాజ్యాంగంతో స్వయం పాలన సాగించుకుంటున్నామని వివరించారు. ఈసందర్భంగా ఆర్ఐ నోముల నరసయ్యకు కేంద్ర ప్రభుత్వ పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా నోముల నరసయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొనీ అభినందించారు


నోముల నరసయ్య కేంద్ర ప్రభుత్వ పురష్కరం అందిస్తున్న 8వ బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణ.



## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకోవడం సంతోషంగా ఉంది

### పారా లీగల్ వాలంటర్లు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

జిల్లా న్యాయ సేవధికార సంస్థ జనగామలో పీఎల్వి (పారా లీగల్ వాలంటీర్) లుగా పని చేస్తున్న పాలమాకుల జితేందర్, బేతంపూడి శేఖర్, బండి దీప్తి, చెన్నోజు సుందరయ్య, వల్లూరు నరేష్ లు 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తన చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్లు జితేందర్, శేఖర్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవధికార సంస్థ జనగామ చైర్మన్ మరియు జిల్లా జడ్జి బి.ప్రతిమ, జిల్లా న్యాయ సేవధికార సంస్థ జనగామ సెక్రటరీ ఈ.సుచరిత ఆదేశానుసారం కోర్టు క్యాలెండర్ కార్యాచరణ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.




## బొల్లారం ది మాస్టర్ మైండ్ పాఠశాలలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి

**పటాన్ చెరు, జనవరి 26 (ప్రభాత ఉదయం):**

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని బొల్లారం డివిజన్ పరిధిలోని ది మాస్టర్ మైండ్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ది మాస్టర్ మైండ్ పాఠశాల చైర్మన్ డాక్టర్ సంఘని రాజు,ముఖ్య అతిథులుగా వి. మాధవ రెడ్డి, గౌరవ అతిథులుగా బొల్లారం డివిజన్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం. రవీందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులు, విధులు, బాధ్యతలు గురించి ఆయన సంపూర్ణంగా వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు అట పాటలతో, దేశ భక్తితో కూడిన గీతాలకు నృత్య ప్రదర్శన చేసి అలరించారు. ముఖ్య అతిథులను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి బుక్య శివ నాయక్, డైరెక్టర్ సునీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరోజు శ్వేతా, విశిష్ట అతిథులు మరోజు రామమూర్తి, చంద్రకళ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్, షంషీగూడ డివిజన్ ల లోని పలు కాలనీలలో జాతీయ జెండాని ఆవిష్కరించి ప్రజలందరికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపుతూమన దేశ గణతంత్ర దినోత్సవ ప్రత్యేకత, ప్రాముఖ్యతల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఆయా కలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో పాలొన్న జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి

**పటాన్ చెరు, జనవరి 26 (ప్రభాత ఉదయం):**



77వగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బొల్లారం డివిజన్ 272 పరిధిలోని బీరప్ప బస్తీ, గాంధీనగర్ , వైయస్సార్ కాలనీ,శ్రీరామ్ నగర్ కాలనీ,కేబీఆర్ కాలనీ,ఐడిఏ,మైత్రి హోమ్స్,మరియు ఆక్స్ఫర్డ్ హై స్కూల్,సెయింట్ మరియా స్కూల్,ఉర్దూ స్కూల్స్ లతో పాటు పలు కాలనీలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ముఖ్య అతిథి గా హాజరై జాతీయ పతకాన్ని ఎగురవేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి కొలన్ బాల్ రెడ్డి వంటివారు, ఈకార్యక్రమం లో బొల్లారం డివిజన్ మాజీ కౌన్సిలర్లు వి.వేణుపాల్ రెడ్డి ,టి.సాయికిరణ్ రెడ్డి,మన్నే సతీష్ ముదిరాజ్ ,వి.బీరప్ప యాదవ్,పుండరికం ,అరూర్ రత్నం, ముఖ్యనాయకులు ఉదయ్,శ్రీశైలం,శ్రీనివాస్ రెడ్డి,పరశురామ్, సాయినాథ్ రెడ్డి,నవీన్,మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకం

### ముువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన సాధు ప్రతాప్ రెడ్డి

**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రభాత ఉదయం)**




మన భారత రాజ్యాంగం దేశానికి గర్వకారణమని బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సాధు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ లో బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాపరెడ్డి పతాకావిష్కరణ చేసి గత ఐదు రోజుల నుండి జరిగినటువంటి క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ కాలనీ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, .ఈ సందర్భంగా సాధు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర పోరాట యోధుల త్యాగమే మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రిపబ్లిక్ దేశంగా భారత్ వెలుగొందటం మనందరికీ గర్వకారణమన్నారు. అనంతరం బాలాజీ నగర్ ప్రతి వీధిలో బైక్ ర్యాలీ నిర్వహించి, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేవెళ్ల 17వ వార్డు నుండి అవకాశం ఇవ్వండి: శంకర్

**చేవెళ్ల, జనవరి 26(ప్రభాత ఉదయం)**



రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో చేవెళ్ల మున్సిపాలిటీ 17వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, న్యాయవాది ఎరుకల శంకరయ్య కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో పాటు చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు. 17వ వార్డులోని తన నివాసంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 68 సంవత్సరాలుగా తన తాత భీమయ్య తండ్రి విఠలయ్యతో పాటు తాను కాంగ్రెస్ పార్టీకి పనిచేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి 68 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం చేవెళ్ల మున్సిపాలిటీగా అభివృద్ధి చెందడం 17వ వార్డు రిజర్వేషన్ లో ఎస్టీ రిజర్వ్ కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎస్టీ వార్డు అయినా 17వ వార్డు నుండి తనకు అవకాశం ఇస్తే అందరి సహకారంతో ఘనవిజయం సాధించనున్నట్టు తెలిపారు. 17వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ జెండాను రెప రెపలడిస్తానన్నారు. తనకు అధిష్టానంతో పాటు చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహకారం ఎంతో అవసరమన్నారు.ప్రస్తుతం తాను 17వ వార్డులో పోటీ చేసేందుకు తగు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. 17వ వార్డు పరిధిలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు తనకు ఉందన్నారు. ఇప్పటికే వార్డు ప్రజలను కలుస్తూ వారి సమస్యల సాధన కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. అధిష్టానంతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా ఆశీర్వదిస్తే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తానని తెలిపారు.

# జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాడు జాతీయ జెండాను ఎగరవేసేది ఎవరు..?

**ప్రజా ప్రతినిధులా..? అధికారులా..?**

**అయోమయంలో జనగామ అధికారులు**

**జనగామ జిల్లా గ్రామ పంచాయతీలలో జెండాలను ఎగర వేసిన సర్పంచ్లు**

**ప్రేక్షక పాత్ర వహించిన పంచాయతీ కార్యదర్శులు..**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

భారత గణతంత్ర దినోత్సవం జనవరి 26న భారతదేశంలో రాష్ట్రపతి, రాష్ట్రాలలో గవర్నర్లు, జిల్లాలో జిల్లా కలెక్టర్లు, మండల కేంద్రాలలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగుర వేయడం చట్టబద్ధం . అలాగే ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారతదేశంలో ప్రధానమంత్రి, రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు, జిల్లాల్లో ప్రజా ప్రజా ప్రతినిధులు ( జిల్లా ఇంచార్జులు), మండలాల్లో ఎంపీపీలు, గ్రామాల్లో సర్పంచ్లు ఎగరవేయడం చూస్తుంటాం. 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్రం సిద్ధించిన రోజు భారతదేశంలో ప్రధాని జెండాను ఎగుర



బచ్చన్నపేట లో జాతీయ జెండాను ఎగురావేస్తున్న సర్పంచ్ అల్వవాలా నర్సింగారావు

వేశారు. అప్పటికి భారత రాజ్యాంగం రచన పూర్తి కాలేనందున అమలులో లేదు. 1950 జనవరి 26వ తేదీన ప్రజాస్వామ్య భారత రాజ్యాంగం అమలులో వచ్చిన నాడు భారత రాష్ట్రపతి త్రివర్ణ పతాక జెండాను ఎగుర వేశారు. భారత రాజ్యాంగం చట్టబద్ధంగా అమలులోకి వచ్చిన సందర్భంగా ఈ పరిస్థితి అప్పటి నుండి కొనసాగుతుంది. కానీ జనగామ జిల్లాలోని గ్రామ పంచాయతీలో విచిత్రంగా జనవరి 26న సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు జాతీయ జెండాలను ఎగుర వేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఈ సందర్భంగా పేక్ష పాత్ర వహిస్తూ నిల్చోవడం రాజ్యాంగానికి విరుద్ధమని న్యాయ నిపుణులు అభిప్రాయమని వ్యక్తం చేశారు. ఈ సంఘటన పై జిల్లా ప్రజలు గుసగుసలు లాడుతున్నారు. ఈ విషయం పై ప్రభాత ఉదయం జిల్లా ప్రతినిధి ఉపేందర్ జేరిపోతుల, జిల్లా ఇంచార్జీ పంచాయతీ అధికారి (డీపీవో) ఎన్.వసంత ను వివరణ


కొడ్వటూర్‌లో జాతీయ జెండాను ఎగురావేస్తున్న సర్పంచ్ నీలా కవిత

కోరగా ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని, ఇలా త్రివర్ణ జెండా ఎగురవేసిన అక్కడి సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శుల అవగాహనతో జరిగి ఉంటాయని వివరణ ఇచ్చారు.

## జనగామ డీసీసీ కార్యాలయంలో ఘనంగా జరిగిన గణతంత్ర వేడుకలు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 26(ప్రభాత ఉదయం): జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సోమవారం 77 వ గణ తంత్ర వేడుకలు డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.**


జెండా వందనం చేస్తున్న ధన్వంతి



అంబేద్కర్ ఫోటో లేకుండా జెండా ఆవిష్కరణ

## భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటం లేకుండా గణ తంత్ర వేడుకలా..?

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఫోటో లేకుండా జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండల కేంద్రంలోని పశు వైద్య అధికారి కార్యాలయంలో సోమవారం జనవరి 26న 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఇక్కడ కేవలం తెలంగాణ సిద్ధాంతం కర్త ప్రొఫెసర్ జయశంకర్ ఫోటో మాత్రమే పెట్టారు.



## ప్రశంస పత్రాలు అందుకున్న జిల్లా రవాణాశాఖ అధికారులు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 26(ప్రభాత ఉదయం)**

జిల్లా కేంద్రం లో సోమవారం జరిగిన 77 గణ తంత్ర వేడుకల సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు దాంట్లో భాగంగా జిల్లా రవాణాశాఖ అధికారి వి. శ్రీనివాస్ గౌడ్, ఎఎంవిఐ లు మహేష్ గౌడ్, శ్వేతా, కానిస్టేబుల్స్ వెంకటేష్, సమద్ లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు.


జాతీయ జెండా ఎగురావేస్తున్న శివరాజ్


## జనగామ వ్యవసాయ మార్కెట్‌లో గణతంత్ర వేడుకలు

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 26(ప్రభాత ఉదయం ): జిల్లా కేంద్రం లోని జనగామ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో సోమవారం 77 వ గణ తంత్ర వేడుకలు మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, కార్యాలయ ఉద్యోగులు, హమాలీలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎస్ఐ రవీందర్ రెడ్డి కి ఉత్తమ సేవా పథకం

**రాజేంద్రనగర్, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ గా పనిచేస్తున్న రవీందర్ రెడ్డి కి ఉత్తమ సేవా పథకం లభించింది. సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి చేతుల మీదుగా రవీందర్ రెడ్డి పథకం స్వీకరించారు. రవీందర్ రెడ్డి విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా ఉత్తమ సేవలు అందించిన సందర్భంగా ఈ అవార్డు లభించింది.






## పోలీసుల దాడిలో సుమారు మూడున్నర లక్షల అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

**అక్రమంగా మద్యం అమ్మకాలపై ఎస్ఓటి, పోలీసుల సంయుక్త దాడులు. ఇరువురిపై కేసు నమోదు.**

**పటాన్ చెరు, జనవరి 26 (ప్రభాత ఉదయం):**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా మద్యం అమ్మకాలపై నిషేధం ఉన్నప్పటికీ అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు అయ్యింది. సంగారెడ్డి జిల్లా ఐడిఏ బొల్లారం డివిజన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డివిజన్ పరిధిలోని వేరువేరు చోట్ల ఎస్ఓటి, బొల్లారం పోలీసులు నిర్వహించిన దాడుల్లో సుమారు మూడున్నర లక్షల రూపాయల విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం అమ్మకాలపై నిషేధం ఉన్నప్పటికీ అక్రమంగా మద్యం నిల్వ చేసి అమ్మకాలు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించారు. బంటారం కృష్ణ, సంజయ్ మండల్ అనే ఇద్దరు వ్యక్తుల నుంచి సుమారు 1106 బాటిళ్లు మద్యం స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు మూడున్నర లక్షల రూపాయల వరకు ఉంటుందని, వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బొల్లారం డివిజన్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి తెలిపారు.



## గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో ఖాదర్, రుక్మొద్దీన్, మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులతో కలిసి ఏ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీ కో- ఆర్డినేటర్ అడ్వకేట్ హుస్సేన్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహా, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, డివిజన్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు నరేష్ కుమార్, డివిజన్ ఉపాధ్యక్షులు మాదారి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, సీనియర్ సభ్యులు పి తిరుపతయ్య యాదవ్, ఎండీ. హలీమ్ భాయ్, వాహద్, శంకర్ గౌడ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షద్ సోను తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధ్యక్షులు, కార్యదర్శి జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి సిఐ కెవి సుబ్బారావు, ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు. సిఐ, ఎస్ఐ కు రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ మేమంటూ, సీట్లు అందజేశారు. అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మా కాలనీలో ప్రతి సంవత్సరం జెండా కార్యక్రమము కాలనీవాసులు, కమిటీ సభ్యులు సమక్షంలో ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు. నిర్వహించుకున్నాం. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం, నరేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, సుధాకర్, కిషోర్, సునీల్ పటేల్, వెంకటేశ్వరరావు, రాఘవేందర్, సూర్యనారాయణ, కేవీ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే లక్ష్యం

### గద్వాల పరేడ్ మైదానంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.

**గద్వాల జిల్లా ప్రతినిధి,జనవరి 26 (ప్రభాత ఉదయం)**



ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడమే లక్ష్యంగా జోగులాంబ గద్వాల జిల్లా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులను, పుర ప్రముఖులను, అధికారులను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం రూపుదిద్దుకోవడానికి భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలో భారత రాజ్యాంగం రూపొందించి 1950 జనవరి 26న అమలులోకి తీసుకువచ్చి, దేశాన్ని గణతంత్ర దేశంగా మార్చారని తెలిపారు. భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించేందుకు కృషి చేసిన జాతిపిత మహాత్మాగాంధీతో పాటు స్వాతంత్ర సమరయోధులు, అమరవీరులు, రాజ్యాంగ నిర్మాతలకు జోహార్లు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనలో భాగంగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన పౌరులు పథకాల ప్రయోజనాలను పొందుతున్నారని చెప్పారు. సమాజంలో అందరికీ స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రంలో ఆడపడుచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటిదాకా జోగులాంబ గద్వాల జిల్లాలో 2,61,46,000 మంది మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి, రూ.99.14 కోట్లు విలువైన లబ్ది పొందినట్లు తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో భాగంగాజోగులాంబ గద్వాల జిల్లాలో 13,450 మందికి వైద్య సేవలు అందించామని, దీనికి రూ.36.87 కోట్లు వ్యయము చేయడం జరిగిందన్నారు.తెలంగాణలో "రైతు పంట ఋణమాఫీ" పథకంను 18.07.2024న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినట్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 58,113 రైతులకు సంబంధించిన పంట ఋణాలు రూ.513.99 కోట్లు మాఫీ చేయబడ్డాయని తెలిపారు. "రైతు భరోసా" పథకం ద్వారా ఎకరాకు రూ.12,000 చొప్పున రైతులకు పంటలకు ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందిస్తోందన్నారు. ఈ పథకం కింద జోగులాంబ గద్వాల జిల్లాలో 1,69,299 రైతులకు రూ.268.84 కోట్లు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అయినట్లు చెప్పారు. 2025-26 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి వానాకాలంలో 86 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 14,200 రైతుల నుంచి 97,165 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి, రూ.232.13 కోట్లు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ కింద 29.50 కోట్లు జమ చేశామని తెలిపారు.జిల్లాలో 1 లక్ష 87 వేల 327 రేషన్ కార్డుదారులకు, 6,65,317 మంది సభ్యులకు జనవరి 2026లో 4,174 టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయబడిందని తెలిపారు. పేద, బడుగు వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు "ఇందిరమ్మ ఇండ్లు" పథకం ప్రారంభించబడిందని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 6,405 ఇండ్లు మంజూరు చేయబడగా, 43 ఇండ్లు పూర్తయ్యాయని, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు.అల్పాదాయ వర్గాల కోసం 2024 మార్చిలో ప్రారంభించిన గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే ఇంటికి ఉచిత వెలుగులు అందజేయడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 86,243 ఇండ్లకు లబ్ధి చేకూరగా, రూ.2.01 కోట్ల సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఆడబిడ్డల కోసం ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలోని "500 రూపాయలకే వంట గ్యాస్" కార్యక్రమం 2024 ఫిబ్రవరి 27న ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 95,857 మంది లబ్ధి పొందారన్నారు. ఈ పథకానికి ప్రభుత్వం రూ.8.02 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తుండగా, ప్రజలు ప్రతివారం పెద్ద సంఖ్యలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిన అర్జీలపై తక్షణం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల, సివిల్ పనుల కోసం 460 పాఠశాలల్లో కమిటీలను ఏర్పాటు చేశామని, 450 పాఠశాలలకు పారిశుద్ధ్య నిర్వహణ నిధులు కూడా మంజూరు చేయబడ్డాయని తెలిపారు. సమగ్ర భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేసి, భూ లావాదేవీలను సులభతరం చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను రక్షించడమే కాక, దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. జిల్లా పోలీసులు శాంతి భద్రతలు పరిరక్షిస్తూ, ప్రజల్లో నమ్మకాన్ని పెంచి, జిల్లాలో పలు నేరాలు తగించినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి, అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు, యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అందిస్తోందని తెలిపారు.అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా గద్వాల బాల భవన్, వివిధ పాఠశాలల చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తూ ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్, ఇతర అతిధులు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.208.87 కోట్ల విలువైన బ్యాంకు రుణాల చెక్కును అందజేశారు. ఎన్జిసి (నేషనల్ గ్రీన్ కోర్) ఆధ్వర్యంలో గ తేదాది నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ కాంపిటీషన్ నిర్వహించగా జిల్లాలోని ధరూర్ జెడ్పిహెచ్ఎస్, గద్వాల ప్రభుత్వ బాలుర, ప్రాక్టీసింగ్, విశ్వేశ్వరయ్య పాఠశాలల విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నందుకు సంబంధిత డైరెక్టర్ నుంచి పంపించిన ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను ఆయా పాఠశాలల యాజమాన్యాలకు అందజేశారు. అలాగే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిధులు బహుమతులు అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావుల కృషితో ఏర్పడిన రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికీ ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పించింది

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కైతలపూర్, బాలాజీనగర్, గాయత్రినగర్, బాలానగర్, ప్రకాశం నగర్ డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా హాజరై మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, స్థానిక నాయకులతో కలసి జాతీయ జెండాలు ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలాపించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వం, వివిధ జాతులు, మతాలు, కులాలు, పౌరహక్కులు అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని సామాజిక న్యాయం జరగాలని, రాజ్యాంగం అంబేద్కర్ రూపొందించారన్నారు. గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్ష్యులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, గణేష్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పన్నాల రాజశేఖర్ రెడ్డి, బాలయ్య, మస్తాన్ రెడ్డి, శేఖర్ గజానంద్,హేమంత్, సృంజిత్ గౌడ్, అరుణ్ గౌడ్, బాలాజీ మనోహర్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, మాట్టే ప్రసన్న కుమార్, మహేందర్, రాము గౌడ్, మధు మోహన్, శ్రీకాంత్ ముదిరాజ్, జహంగీర్, సుంకన్న, విట్టల్ రెడ్డి, కనకయ్య, జమీల్, పవన్, జిబిన్, జావీద్ అలీ, పర్వేజ్, రాకేష్, స్వర్ణలత, నరేష్ ముదిరాజ్, దీపిక, అనుశ్రీ, విద్యాధర శర్మ, జలంధర్, ఎన్ వి ఆర్ శాస్త్రి, విశ్వనాథ్ శర్మ, యాదగిరి, నాగరాజు గౌడ్, ఈశ్వర్ రావు, బండి జనార్ధన్, యాదిరెడ్డి, నాగేశ్వరరావు, ప్రసాద్ గౌడ్, వీరేశం, దామోదర్, అశోక్, బాల్రాజ్, సాయిబాబా, మల్లేష్, శ్రీను, ప్రదీప్, వెంకటేష్ సీనియర్ నాయకులు, స్థానికి కాలనీవాసులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గద్వాల జిల్లా కేంద్రంలో రెపరెపలాడిని మువ్వనెల జెండా



బీజేపీ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత

### బిజెపి, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ కార్యాలయాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి26(ప్రభాత ఉదయం)**

గణతంత్ర దినోత్సవ వేళ గద్వాల జిల్లాలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లా వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పార్టీ కార్యాలయాల్లో జరిగిన ఈ వేడుకల్లో వక్తలు జాతీయ జెండాలను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. అంతకుముందు మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తిని చాటాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గద్వాల్ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అలివేలు, గద్వాల్ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వై.మొగులయ్య, గద్వాల సిఐ కార్యాలయంలో సీఐ టి.శ్రీను, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిర, గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు, మల్దకల్ మండలలో తహసీల్దార్, ఎంపిడిఓ,ఎంపీఓ, అగ్రికల్చర్, పోలీస్ స్టేషన్ లలో, తదితర శాఖలల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా గద్వాల పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం, గ్రంథాలయం, వ్యవసాయ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జెండా ఎగరవేశారు.



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

అదేవిధంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఎగురవేయడంతో పాటు చిన్నారులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అదే విధంగామాజీ జెడ్పీ చైర్ పర్సన్ నివాసంలో సరిత,బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి బాసు హన్మంతునాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, బీజేపీ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, యువ నాయకురాలు డికె స్నిగ్ధారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఆయా శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**విద్యార్థుల ప్రభాతభేరి**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఉదయం గద్వాల్ పట్టణ పుర వీధుల గుండా నినాదాలు చేస్తూ ప్రభాతభేరి నిర్వహించారు. మహనీయుల వేషదారణతో విద్యార్థులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర ఉద్యమంలో స్వేచ్ఛ కోసం కృషి చేసిన మహానుభావులకు జై జై పలుకుతూ పట్టణ పురవీధుల గుండా ప్రభాత బేరి నిర్వహించారు.



## ఆర్టీసీ హైదరాబాద్ రీజినల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### హైదరాబాద్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న డిపో మేనేజర్లు, ఉద్యోగులు

**హైదరాబాద్, జనవరి 26(ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, హైదరాబాద్ రీజియన్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంతో అంకితభావం, నిబద్ధత విశేష కృషి చేసిన ఉద్యోగులను 2026వ సంవత్సరానికి గాను "ఉత్తమ ఉద్యోగి" గా ఎంపిక అయ్యారు.వారి అద్భుతమైన పనితీరు కనబరిచి నందుకు గాను ఉత్తమ ఉద్యోగులుగా , మహేశ్వరం డిపో మేనేజర్ లక్ష్మీ సుధా, షాలిని, అసిస్టెంట్ మానేజర్ శాలిని, నీలిమ, అసిస్టెంట్ మానేజర్ నీలిమ , రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ సురేందర్, హయత్ నగర్-1 కండక్టర్ డిపో బి.రాములు, దిల్ కుష్ నగర్ డిపో డ్రైవర్ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగింది.వీరి అద్భుతమైన పనితీరు, నైపుణ్యత, అంకితభావానికి గాను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రశంశ పత్రాలు అందజేసి అభినందించారు. హైదరాబాద్ రీజియన్ కే గర్వకారణం అని హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుధా పరిమళ పేర్కొన్నారు.

## ఆర్‌బివిఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్(బండ్లగూడ), జనవరి 26(ప్రభాత ఉదయం)**

ఆర్‌బివిఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ డి. మురళీధర్ హాజరై సమ్మాన్ గార్డ్ స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని, దేశ ప్రజలందరికీ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, స్వేచ్ఛలు, రక్షణలు సమర్థవంతంగా అందుతున్నాయంటే అందుకు ప్రధాన కారణం పోలీసు వ్యవస్థేనని పేర్కొన్నారు. గత 77 ఏండ్లుగా రాజ్యాంగ అమలులో ఇతర ప్రభుత్వ విభాగాల కంటే పోలీసు విభాగం బాధ్యత ఎంతో కీలకమైందని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యంగా పోలీస్ శిక్షణా కేంద్రాల్లో ఇండక్షన్ ట్రైనీలు, ఇన్-సర్వీస్ ట్రైనీలకు రాజ్యాంగ స్ఫూర్తి, విలువలు, ప్రజాసేవ భావనను బలంగా బోధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగ ఆత్మను అర్థం చేసుకున్న పోలీసు అధికారులే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోగలరని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ లక్ష్య సాధనలో భాగంగా ఇండోర్ మరియు ఔట్డోర్ ఫ్యాకల్టీ సభ్యులు రాజ్యాంగ విలువలను శిక్షణలో భాగం చేయాలని, ఆ దిశగా సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఇంచార్జి జాయింట్ డైరెక్టర్ డి మురళీధర్ ఐ పి ఎస్, డిప్యూటి డైరెక్టర్ కే ఆర్ కె ప్రసాద్ అడ్మిన్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఘంటా వెంకట్రావ్, వి వి రమణ, వి శ్రీనివాసరావు, ఫ్యాకల్టీ డి ఎస్ పి లు సతీష్ కుమార్,పి జి రెడ్డి, ఆదూరి శ్రీనివాసరావు, అమృత రెడ్డి,సందీప్ రెడ్డి,దేవారెడ్డి,భాస్కర్,రామారావు,రవీంద్రాజు, ఇంటెలిజెన్స్ డి ఎస్ పి ఆనందరెడ్డి ,కృష్ణ,టి శ్రీనివాసరావు,జగదీశ్వరావు,తిరుపతి,లా ఫ్యాకల్టీ డాక్టర్ రవికుమార్,వరలక్ష్మి, యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ యాదమ్మ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు,ఇతర అధికారులు, ఫ్యాకల్టీ సభ్యులు, శిక్షణార్థులు,క్వార్టర్ లో ఉన్న అధికారుల ఫ్యామిలీ మెంబెర్స్ కూడా పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.





పద్మశాలిపురం లో సమావేశమైన పద్మశాలి లు

# పద్మశాలీలకు సీట్లు కేటాయించాలి

**బుద్వేల్ జనవరి 26 (ప్రభాత ఉదయం)**

మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్లలో పద్మశాలీల ఓటు శాతం ఎక్కువ గా ఉన్న నేపథ్యంలో రాబోయే గ్రేటర్ ఎన్నికలలో అధికార, ప్రతిపక్ష పార్టీలు పద్మశాలీలకు కార్పోరేటర్ సీటు ను కేటాయించాలని పద్మశాలి సంఘం నాయకులు తీర్మాణం చేశారు. సోమవారం పద్మశాలిపురం మార్కండేయ భవన్ లో సమావేశమైన పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రాంతంలో ప్రజా ప్రతినిధులను గెలిపించడానికి కృషి చేస్తున్న పద్మశాలీలలకు ఇక మీదట పార్టీలు సీట్లు కేటాయించాలన్నారు. సీట్లు కేటాయించని పార్టీలకు గుణపాఠం చెప్పడానికి సైతం వెనుకాడమన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608